క్లుప్తంగా

ఒన్నూరమ్మ ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న మంత్రి సోదరుడు కుమారస్వామి రెడ్డి

నగరి : మండలంలోని బుగ్గ అగ్రహారం గ్రామంలోని ఒన్నూరమ్మ ఆలయంలో విజయ దశమిని పురస్కరించుకుని మంగళవారం సర్పంచ్ రవి భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఆర్కే రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన ఆయన తొలుత కాశీవిశ్వేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఒన్నూరమ్మ ఆలయానికి విచ్చేసిన ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, వైస్ఎంపీపీ కన్నియప్ప, సర్పంచ్ రవి, మండల సచివాలయ కన్వీనర్ హరి, నాయకులు భాస్కర్‌రెడ్డి, పరంధామరెడ్డి, చంద్రారెడ్డి, శరత్‌బాబు, సత్య, కుమారస్వామి, శశి, సుబ్రమణ్యం, శ్రీహరి, అరుణాచలం, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వస్త్రదానం



వస్త్రదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నీలమేఘం

నగరి : స్థానిక ఓంశక్తి ఆలయంలో విజయదశమి పూజల్లో భాగంగా మంగళవారం పేదలకు వస్త్రదానం చేశారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు వస్త్రాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, ఉభయదారులు పాల్గొన్నారు.

రోడ్డుపై జారి పడిన వాహనదారులు



కిందపడిన మహిళకు సాయపడుతున్న స్థానికులు

తిరుపతి మంగళం: తిరుమల బైపాస్‌రోడ్డులోని ఎస్కే ఫాస్ట్‌ఫుడ్ వద్ద పది ద్విచక్ర వాహనాలు జారి పడ్డాయి. ఆ మార్గంలో తీసుకెళుతున్న నూనె డబ్బా జారి కిందపడిపోవడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. రోడ్డున పోయే పాదచారులు వెంటనే పక్కనే డివైడర్‌లో పోసి ఉన్న మట్టిని తీసి నూనె పడినచోట పోశారు. ఈ రోడ్డు ప్రమాదంలో మహిళలతోపాటు చిన్నపిల్లలకు చిన్నపాటి గాయాలయ్యాయి.

డిజిటల్ లీడర్స్ ప్రోగ్రామ్‌కు ఆహ్వానం

తిరుపతి సిటీ: కొరియాలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న డిజిటల్ లీడర్స్ ప్రోగ్రామ్‌కు మహిళా వర్సిటీ అధికారులకు ఆహ్వానం అందింది. ఇందులో వర్సిటీ రిజిస్ట్రార్ ఎస్.రజిని, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రతినిధి హోదాలో ఏపీఎస్‌సీహెచ్‌ఈ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరి పాల్గొననున్నారు. డిజిటల్ లీడర్స్ ప్రోగ్రామ్‌లో ప్రధానంగా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇన్నోవేషన్ ద్వారా మహిళా పారిశ్రామిక వేత్తలకు సాధికారిత సాధనపైన, పారిశ్రామిక వేత్తల డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పాటు నందించే దిశగా కీలక విషయాలపై చర్చించనున్నారు.

రైలు ఢీకొని మహిళ మృతి

తిరుపతి రూరల్ : తిరుపతి- చంద్రగిరి మార్గంలో పెరుమాళ్లపల్లె ఎస్వీ నగర్ వద్ద మంగళవారం రైలు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఉదయ్‌శేఖర్‌రెడ్డి, కానిస్టేబుల్ చంద్రశేఖర్ ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

కారు డ్రైవర్‌కు గాయాలు

ఏర్పేడు: మండలంలోని సీతారాంపేట వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఏర్పేడు సీఐ శ్రీహరి అందించిన వివరాలు.. రేణిగుంట నుంచి శ్రీకాళహస్తికి వెళుతున్న లారీ సీతారాంపేట వద్ద ముందు వెళుతున్న కారును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ శివశంకర్‌కు గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ త్యాగరాజుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

జయజయహే మహిషాసుర మర్దిని



నగరి: సిద్ధిదాత్రి అలంకరణలో అన్నపూర్ణదేవి, మహిషాసుర మర్దినిగా కామాక్షి, ప్రత్యేక అలంకరణలో ఓంశక్తి, శాకాంబరిగా కరుమారియమ్మ,
పుత్తూరు: పట్టణ పురవీధుల్లో ఊరేగుతున్న ఆరేటమ్మ, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, మహిషాసురమర్దినిగా ద్రౌపదీదేవి

- అమ్మవారి ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి మొక్కులు చెల్లింపు
- వివిధ రూపాల్లో భక్తులను కటాక్షించిన అమ్మవారు



నగరి: బుగ్గ దేవాలయంలో హోమ పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

నగరి : విజయదశమి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో వైభవంగా జరిగాయి. తెలుగు పంచాగం ప్రకారం సోమవారం, తమిళ పంచాంగం మేరకు మంగళవారం పండుగ రావడంతో విజయదశమి వేడుకలు రెండురోజుల పాటు నగరిలో ఘనంగా నిర్వహించారు. పట్టణం, మండలవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఆయుధపూజ సందర్భంగా వ్యాపారులు అయితే దుకాణాలను, ఇతరత్రా వారు తమ వృత్తికి సంబంధించిన వస్తువులను శుభ్రం చేసి గుమ్మడికాయ కొట్టారు. బస్టాండు ప్రాంగణంలో గుమ్మడికాయలు, బొరుగులు, అరటిచెట్లు, పూజాసామగ్రి విక్రయాలు ఊపందుకున్నాయి. మండలంలోని బుగ్గఅగ్రహారం కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని హోమపూజలు నిర్వహించారు. అమ్మవారికి సిద్ధిదాత్రి అలంకరణ చేయగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. కరకంఠేశ్వర స్వామి ఆలయంలోని కామాక్షి దేవికి మహిషాసుర మర్దిని అలంకరణ చేశారు. స్థానిక ఓంశక్తి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. నత్తంకండ్రిగ కరుమారియమ్మ ఆలయంలో అమ్మవారికి కూరగాయలతో శాకాంబరి అలంకరణ చేయగా ఆకట్టుకుంది. భక్తులు పెద్దఎత్తున అమ్మవారి ఆలయాలకు వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

పుత్తూరులో..

పుత్తూరు రూరల్: విజయదశమి వేడుకలు పుత్తూరులో ఘనంగా జరిగాయి. సుమంగళి పూజలు, కుంకుమార్చనలు, దీపారాధనలు, అన్నదానాలు, వివిధ రూపాల్లో కొలువుదీరిన అమ్మవారి ఊరేగింపుతో దసరా ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ఉత్సవాలకు చివరిరోజు కావడంతో పట్టణంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టు పీతాంబరాలు, విశేష స్వర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో పట్టణంలోని ఆరేటమ్మ, ద్రౌపదమ్మ, కామాక్షమ్మ, కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో అమ్మవారిని అలంకరించారు. స్థానిక బజారువీధిలోని గంగమ్మ ఆలయం వద్ద అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

పెనుమూరులో..

పెనుమూరు(కార్వేటినగరం) : మండల కేంద్రం పెనుమూరులో వెలసిన ముత్తు మారియమ్మ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. తొమ్మిదిరోజుల పాటు ఆలయ ఆవరణలో అన్నదానం చేపట్టారు.

కార్వేటినగరంలో...

కార్వేటినగరం: నియోజకవర్గవ్యాప్తంగా విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. దసరా సందర్భంగా అమ్మవారికి ఆలయాలకు భక్తుల తాడికి భారీగా పెరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ బంగారమ్మ మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించారు. అలాగే పచ్చికాపల్లం రోడ్డులో వెలసిన బాటగంగమ్మ ఆలయంలో, ఆలత్తూరు సమీపంలోని శ్రీముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం దసరా వేడుకల ముగింపు సందర్భంగా బాటగంగమ్మ ఆలయంలో అన్నదానం చేపట్టారు.



మహిషాసురమర్దిని అలంకరణలో కన్యకా పరమేశ్వరి

పాలసముద్రంలో..

పాలసముద్రం : మండలంలోని బలిజకండ్రిగలో చెవుటి గంగమ్మతల్లికి, మిద్దినత్తంలో పడవేటమ్మ అమ్మవారికి మంగళవారం కోలాహలంగా నవరాత్రి మహోత్సవాలు ముగిసింది. చెవుటి గంగమ్మతల్లి, పడవేటమ్మ అమ్మవార్లు ఉదయం మహిషాసు మర్దిని, సాయంత్రం రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. నొచ్చిలి గ్రామంలో గిరిరాజ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి మహిషాసుర మర్దిని అలంకరణ చేపట్టి ప్రత్యేక పూజలు చేశారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు రూరల్: స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం రాత్రి పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరుడు వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పెనుమూరు: ముత్తుమారియమ్మ — కార్వేటినగరం: మహిషాసురమర్దినిగా బంగారమ్మ, ముత్యాలమ్మ, చందన అలంకరణలో బాటగంగమ్మ — రాజరాజేశ్వరి అలంకరణలో, మహిషాసురమర్దినిగా పడవేటమ్మ తల్లి — పుష్పాలంకరణలో చెవుటి గంగమ్మ

అభివృద్ధికి దిక్సూచిలా ఏపీ



మంచినీటి సరఫరాను ప్రారంభించి, నీరు తాగుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

- త్వరలోనే నూతనంగా నిర్మిస్తున్న స్మార్ట్‌డీవీ సాఫ్ట్‌వేర్ ప్రారంభం
- రూ.300 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

శ్రీరంగరాజపురం : దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దిక్సూచిగా మారిందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మండలంలోని నెలవాయి, పుల్లూరు, అంబామహారాజపురం, నల్లాపల్లి, శెట్టివానత్తం, తయ్యూరు గ్రామంలో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా, హెల్త్‌క్లినిక్, సీసీ రోడ్డు, మినరల్ వాటర్ ప్లాంటు, ఓహెచ్‌ఆర్ వాటర్ ట్యాంక్ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.300 కోట్లతో గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో మరిన్ని కొత్త ప్రాజెక్టులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. పేదల తలరాతలను మార్చడానికి కంకణం కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి సీఎం జగనన్న అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఓడించేందుకు రాబంధులన్నీ ఒకటయ్యాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. టీడీపీ, జనసేన నేతలు అవినీతి డబ్బుతో ప్రజలను కొనేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. ఈ సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలన్నారు. టీడీపీ, జనసేన నేతలకు సైతం సంక్షేమ పథకాలను అందించామని, కానీ ఎల్లోమీడియా అసత్య ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు.

6 వేల మందికి ఉపాధి..

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రానికి అనేక పరిశ్రమలను తీసుకువచ్చారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. అందులో భాగంగా మండలంలోని కోటార్లపల్లి వద్ద నూతనంగా నిర్మిస్తున్న స్మార్ట్ డీవీ సాఫ్ట్‌వేర్‌ను త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి 6000 మందికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు మద్దతు ఇచ్చే పార్టీలు అన్ని పెత్తందారులు, ఎల్లో మీడియా, భూకబ్జా అక్రమాలకు పాల్పడుతున్న వారితో పొత్తు పెట్టుకున్నారని ఆరోపించారు. కానీ సీఎం జగనన్న మాత్రం ఏ పార్టీతో పొత్తు లేకుండా నేరుగా ప్రజల మధ్యకు వెళ్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి, జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ సరిత, డీసీసీబీ బ్యాంకు డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, మండల కన్వీనర్ మణి, సర్పంచులు జయలక్ష్మి, భవ్య, మల్లికమ్మ, వరదమ్మ, ఐశ్వర్య, కుమారి, ధనంజయులు, రఘునాథరెడ్డి, బిందుమాధవి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్, సిద్ధయ్య, ఆదిలక్ష్మి, లక్ష్మి, మునిరాజులు నాయుడు, ఎంపీడీఓ కృష్ణయ్య, తహసీల్దార్ బెన్నురాజు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, నాయకులు ఎస్ఆర్ఐ భాస్కర్ రెడ్డి, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

అలరించిన అష్టావధానం



అష్టావధానం నిర్వహిస్తున్న భరత్‌శర్మ

పుత్తూరు రూరల్: శేష జీవితం ప్రశాంతంగా గడవాలంటే సంగీతం, సాహిత్యం ఎంతో అవసరమని శతావధాని ఉప్పలదడియం భరత్‌శర్మ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో భరత్‌శర్మచే నిర్వహించిన అష్టావధానం శ్రోతలను అలరించింది. విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు బి.భాస్కర్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ అష్టావధానంలో మరో శతావధాని ఆముదాల మురళి సంచాలకులుగా వ్యవహరించారు. పృచ్ఛకులుగా నిషిద్ధాక్షరికి ఒంటెరవి, సమస్యకు గండుపల్లి గోవిందయ్య, దత్తపదికి శోభారాజ, న్యస్తాక్షరికి వెంకటరమణ, వర్ణనకు చంద్రశేఖర్ శర్మ, ఆశువుకు రంగన్న, చందోభాషణకు మల్లెల నాగరాజు, అప్రస్తుత ప్రసంగానికి పాలూరి బ్రహ్మానందరెడ్డి అవధానికి పలు ప్రశ్నలు సంధించారు. పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు శతావధాని భరత్‌శర్మ తనదైన శైలిలో ధీటుగా పద్యాలతో సమాధానాలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ విద్యాభవన్ తిరుపతి కేంద్ర సంచాలకులు ఎస్.సత్యనారాయణరాజు, కథా రచయిత ఆర్‌సీ కృష్ణస్వామి రాజు, చంద్రబోసు, గాయకులు సోముఉమాపతి, సంఘ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, యుగంధర్‌రాజు, కృపావరమ్మ పాల్గొన్నారు.



అష్టావధానంలో పాల్గొన్న సాహితీవేత్తలు

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి నిత్యాన్నదానానికి చిత్తూరు జిల్లా పంత్రంపల్లెకు చెందిన కోదండరెడ్డి రూ.లక్ష విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. మంగళవారం దాత కుటుంబసభ్యులు స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాత కుటుంబసభ్యులకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాణిపాకం ఆలయ హుండీ కానుకలను బుధవారం లెక్కించనున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. ఉదయం 7 గంటలకు నిర్వహించే స్వామివారి హుండీ కానుకల లెక్కింపునకు ఆలయ సిబ్బంది అందరూ హాజరు కావాలని వారు కోరారు.

క్రీడాకారుల్లో రెట్టించిన ఉత్సాహం



క్రీడాకారులతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రి ఆర్కే రోజా

- పిల్లల్లో జోష్ నింపిన మంత్రి ఆర్కే రోజా
- ఉత్సాహంగా ఫైర్ క్యాంప్
- పిల్లలతో కలసి నృత్యం
- క్రీడా మైదానంలో ఆనంద కేరింతలు



క్యాంప్ ఫైర్ వెలిగిస్తున్న మంత్రి ఆర్కేరోజా

నగరి : పట్టణ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 8వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించిన ఫైర్ క్యాంప్ కార్యక్రమంతో మైదానంతో ఆనందపు కేరింతలు వినిపించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనసర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా క్రీడాకారులతో మమేకమై తన విద్యార్థిదశను గుర్తు చేసుకున్నారు. తాను మీతోటి క్రీడాకారిణినే అంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ మంటల చుట్టూ తిరుగుతూ ఆనందంగా నృత్యం చేయడం ఈ కార్యక్రమానికి నూతన హంగులను చేకూర్చింది. మంత్రితో కలిసి నృత్యం చేసిన విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వాళ్లలో కొత్త జోష్ కనిపించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరుసగా క్రీడల్లో పాల్గొని అలసిపోయిన విద్యార్థుల్లో కొత్త జోష్ నింపడానికే టోర్నమెంట్లలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఇది విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. అప్పటివరకు జరిగిన పోటీల్లో గెలుపోటములు మరచి అంతా మంచి స్నేహితులమనే భావన పెంపొందిస్తుందన్నారు. కార్యక్రమం అనంతరం పోటీలను చక్కగా నిర్వహించిన రాష్ట్ర, జిల్లా, నగరి బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులను ఆమె దుశ్శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు



గడప గడపకు కార్యక్రమంలో లబ్ధిదారులకు సంక్షేమ బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి రోజా

పుత్తూరు రూరల్: కులమతాలకు, పార్టీలకు అతీతంగా అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీనే అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళవారం సాయంత్రం పుత్తూరు మున్సిపాలిటీలోని 7వ వార్డు దాసరిగుంట సచివాలయ పరిధిలో ఉన్న కొత్తవీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చినట్లు చెప్పారు. నేడు అవినీతికి తావులేకుండా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు ఇంటి గుమ్మం వద్దకే వస్తున్నాయని చెప్పారు. అవ్వా పెన్షన్ అందిందా ? అక్కా చేయూత అందిందా ? అమ్మఒడి చదువు పథకం అందుతోందా అంటూ ఆరా తీశారు. అందరూ అన్నీ అందుతున్నాయని సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ద్వారా లక్షల్లో లబ్ధి చేకూరుతోందని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల ప్రత్యేక నిధులు అందుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల సమయంలో పలు హామీలు గుప్పించే చంద్రబాబునాయుడు, తర్వాత ప్రజలను మోసం చేయడం ఆయన నైజమన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలంటే రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, ఇందుకు ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి, చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, కౌన్సిలర్లు ఏకాంబరం, నరసింహులు, పవన్‌కుమార్, జాన్‌కెనడీ, గుణ, షకీలా, మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ మాహీన్, నాయకులు జయచంద్ర, తిరునావక్కరుసు, ప్రసాద్, గోపి, చక్రి తదితరులు పాల్గొన్నారు.

యశ్విని కుటుంబాన్ని ఆదుకుంటాం





యశ్విని కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చెన్నై అపోలో ఆస్పత్రిలో సుబ్రమణ్యంను పరామర్శిస్తున్న ఉప ముఖ్యమంత్రి

గంగాధర నెల్లూరు: పెనుమూరు మండలంలోని కలికిరి కొండలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో మృతి చెందిన యశ్విని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. సోమవారం ఆయన బాధిత యువతి కుటుంబాన్ని పరామర్శించారు. వివరాలు.. మండలంలోని పెద్దకాల్వ పంచాయతీ బట్టుకండ్రిగ గ్రామానికి చెందిన గ్రామస్తులు దాదాపు 30 మంది మూడురోజుల కిందట పెనుమూరు మండలం కలికిరి కొండలో వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని వస్తుండగా రెండో మలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. అందులో 9 మందికి గాయాలు కాగా, యశ్విని అనే 17 ఏళ్ల అమ్మాయి తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యశ్విని కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్నివిధాలా ఆదుకుంటామని, సీఎం దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా చూస్తామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. తక్షణ సాయం కింద తన సొంత డబ్బు రూ.20 వేలను యశ్విని తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం ఇదే ప్రమాదంలో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని స్విమ్స్, బర్డ్స్ హాస్పిటల్స్ వైద్యాధికారులతో మాట్లాడారు. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.3 వేలు అందించారు. వీరికి కూడా ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పూర్ణ చంద్రారెడ్డి, బ్యూటిఫికేషన్, గ్రీనింగ్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వెంకట రెడ్డి, మాజీ సీడీసీఎండీసీ చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, సర్పంచ్ ఏకాంబరం, మాజీ సర్పంచ్ కుట్టి, తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యంకు పరామర్శ

వెదురుకుప్పం: మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి (వైస్ ఎంపీపీ రమణ భర్త) బట్టే సుబ్రమణ్యంను ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి పరామర్శించారు. సుబ్రమణ్యం లివర్ సంబంధిత వ్యాధికి చెన్నై అపోలో ఆస్పత్రిలో సర్జరీ చేయించుకున్నాడు. విషయం తెలిసి ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మంగళవారం చెన్నైలోని అపోలో ఆస్పత్రికి వెళ్లి సుబ్రమణ్యంను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. అనంతరం అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.